

నిజామాబాద్ జిల్లా బోధన్‌లో నిర్వహించిన సదస్సులో మాట్లాడుతున్న కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ ప్రిన్సిపాల్ డాక్టర్ కోటేశ్వరరావు



ఇంటర్ ఫస్టియర్‌లో అత్యధిక మార్కులు తెచ్చుకున్న విద్యార్థికి జనగామ సదస్సులో బహుమతి ప్రదానం చేస్తున్న కేఎల్ వర్సిటీ ప్రొఫెసర్ మల్లేశం. చిత్రంలో నమస్తే తెలంగాణ వరంగల్ బ్రాంచి మేనేజర్ పీ అశోక్ కుమార్ తదితరులు

# లక్ష్యంతో ఉన్నతంగా ఎదగాలి

- కేఎల్ డీమ్డ్ వర్సిటీ బాచుపల్లి ప్రిన్సిపాల్ కోటేశ్వరరావు
- నమస్తేతెలంగాణ, తెలంగాణ టుడే, కేఎల్ డీమ్డ్ వర్సిటీ ఆధ్వర్యంలో బోధన్‌లో 'లక్ష్యం-2024' అవగాహన సదస్సు

బోధన్, ఫిబ్రవరి 18: ఉన్నత లక్ష్యం, నిర్దిష్ట ప్రణాళికతో విద్యార్థులు ఎదగాలని కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ హైదరాబాద్ (బాచుపల్లి) క్యాంపస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎల్ కోటేశ్వరరావు అన్నారు. డ్యుయల్ డిగ్రీలతో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని సూచించారు. ఆదివారం నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని ఉషోదయ జూనియర్ కళాశాల క్యాంపస్‌లో 'నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే' - కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో 'ఇంటర్ తర్వాత ఉన్నత విద్యావకాశాలు' అన్న అంశంపై 'లక్ష్యం-2024' పేరిట అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్ కోటేశ్వరరావు మాట్లాడుతూ.. డీమ్డ్ యూనివర్సిటీలు విద్యార్థుల్లోని సృజనాత్మకతను, ఆవిష్కరణల శక్తిని వెలుగులోకి తీసుకువస్తాయని అన్నారు. కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీకి ప్రతిష్ఠాత్మకమైన నేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్ (ఎన్ఐఆర్ఎఫ్) గుర్తింపు లభించిందని, ఎన్ఐఆర్ఎఫ్ క్యాటగిరీ-1లో 28వ ర్యాంక్ పొందడంతో దేశంలోని అతికొద్ది గొప్ప డీమ్డ్ యూనివర్సిటీల్లో ఒకటిగా నిలిచిందని తెలిపారు. క్యాంపస్ ప్లేస్‌మెంట్స్, పరిశోధనలకు కేఎల్ విద్యా విధానంలో మంచి అవకాశం ఉన్నదని, క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ ప్రక్రియ డిగ్రీ మొదటి సంవత్సరం నుంచే ప్రారంభమవుతుందని, నాలుగో ఏడాదిలో ప్లేస్‌మెంట్ లభించి ఇంటర్న్‌షిప్ చేస్తూనే డిగ్రీని పూర్తిచేయవచ్చని సూచించారు. కేఎల్ యూనివర్సిటీలో నాలుగేండ్ల డిగ్రీ కోర్సులతో అమెరికా తదితర విదేశాల్లో ఉన్నత విద్యకు అవకాశాలు వస్తాయని తెలిపారు. కేఎల్ యూనివర్సిటీలో చదువుకునేందుకు 'విద్యాలక్ష్మి' పోర్టల్ ద్వారా తక్కువ వడ్డీకి రుణాలు పొందవచ్చని సూచించారు. సదస్సులో ఉషోదయ విద్యాసంస్థల చైర్మన్ వీ సూర్యప్రకాశ్, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు ఆనంద్‌రెడ్డి, ప్రసాద్, నమస్తే తెలంగాణ సీనియర్ మేనేజర్ (ప్రకటనల విభాగం) కడార్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కలలను నిజం చేసుకోవాలి

- కేఎల్ వర్సిటీ ప్రొఫెసర్ మల్లేశం
- జనగామలో 'లక్ష్యం-2024' అవగాహన సదస్సు

జనగామ, ఫిబ్రవరి 18 (నమస్తే తెలంగాణ): ప్రతి ఒక్కరినీ లక్ష్యానికి అనుగుణంగా తీర్చిదిద్ది.. వారి కలలను నిజం చేసే బాధ్యతను కేఎల్ యూనివర్సిటీ తీసుకుంటుందని ఆ వర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ ఎంపీ మల్లేశం తెలిపారు. ఆదివారం 'నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే, కేఎల్ యూనివర్సిటీ' ఆధ్వర్యంలో 'ఇంటర్ తర్వాత ఉన్నత విద్యావకాశాలు' అనే అంశంపై 'లక్ష్యం-2024' పేరిట జనగామ జిల్లా కేంద్రంలోని ఎస్ఎస్ఎన్ ఫంక్షన్ హాలులో ఇంటర్ తర్వాత విద్యావకాశాలపై జనగామ ఏబీవీ జూనియర్ కాలేజీ, శ్రీగాయత్రి జూనియర్ కళాశాల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో 500 మందికిపైగా విద్యార్థులు పాల్గొన్నారు. ఇంటర్ తర్వాత ఏ కోర్సులు చదవాలి? ఎటు వైపు వెళ్తే జీవితంలో స్థిరపడి ఉత్తమ ఉద్యోగం చేయవచ్చు? అనే అంశంపై కేఎల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ సహా ఏబీవీ జూనియర్ కాలేజీ, శ్రీగాయత్రి జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు కనకరాజు, శ్రీనివాసులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ ఎంపీ మల్లేశం మాట్లాడుతూ.. ఎదగాలనే సంకల్పం బలంగా ఉన్నవారిని ఎవరూ ఆపలేరని అన్నారు. విద్యార్థుల లక్ష్యానికి కేఎల్ యూనివర్సిటీ గైడ్ తోడైతే గమ్యం మరింత సులువుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ తెలివితేటలను ఉపయోగించుకొని అందరికీ ఆదర్శంగా నిలవాలని సూచించారు. అనంతరం ఇంటర్ ఫస్టియర్‌లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఇంటర్ తర్వాత ఎటువైపు? అనే అంశంతో అవగాహన సదస్సును ఏర్పాటు చేసినందుకు ఏబీవీ, శ్రీగాయత్రి విద్యార్థులు నమస్తే తెలంగాణ దినపత్రికకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నమస్తే తెలంగాణ వరంగల్ బ్రాంచి మేనేజర్ పీఅశోక్ కుమార్, అడ్వర్‌టైజ్‌మెంట్ మేనేజర్ సూరి తదితరులు పాల్గొన్నారు.

# 62 మంది డీఎస్పీల బదిలీ

- డీజీపీ ఉత్తర్వులు

హైదరాబాద్, ఫిబ్రవరి 18 (నమస్తే తెలంగాణ): రాష్ట్రవ్యాప్తంగా 62 మంది డీఎస్పీ (సివిల్)లను బదిలీ చేస్తూ డీజీపీ రవిగుప్తా ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులు తక్షణమే అమల్లోకి వస్తాయని ఆయన పేర్కొన్నారు. వీటిలో భాగంగా ఇద్దరు డీఎస్పీలకు గతంలో ఇచ్చిన బదిలీలను రద్దు చేస్తూ కొత్తగా పోస్టింగ్ ఇచ్చారు. ఈ బదిలీల్లో పలువురు ఏసీపీలూ ఉండగా, డీజీపీ కార్యాలయానికి అటాచ్ అయిన డీఎస్పీలకూ పోస్టింగ్ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదిరిన రెండు నెలల కాలంలోనే సుమారు 200 మందికి పైగా డీఎస్పీలు బదిలీ కావడం గమనార్హం.


**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE, MEDCHAL - MALKAJGIRI DISTRICT, AT : MALKAJGIRI**
**O.S.NO. 217 OF 2023**

Between :- Mr. Manish Ramchandani, ...Plaintiff.
AND
1) Mrs. Poonam Bhalla,
2) The All concerned ...Defendants.

**GENERAL NOTICE**

The General Public hereby informed that Mr. Manish Ramchandani, S/o. C.R.Ramchandani, Aged 51 years, Occ: Business, R/o H.No.6, Gagan Vihar, Begumpet, Secunderabad, Hyderabad - 500 016, Telangana State, have filed Suit for Declaration of Legal Heirs of the deceased Late Sri Chander Relumal Ramchandani (C.R. Ramchandani) vide O.S.No.217/ 2023 on the file of Hon'ble Principal District Judge, Medchal-Malkajgiri District, at Malkajgiri, in respect of the Suit Scheduled Properties A, B & C i.e. Plot Nos. 294, 295, 296, 297 ,298, 299, 325, 326, 327, 328, 329, 330, 293 & 331, situated in SY.No.67, Dharmaram Village, Keesara Mandal, Medchal- Malkajiri District and the Hon'ble Court has ordered notice to all concerned (Defendant No. 2) by way of paper publication. The matter stands adjourned to 13-03-2024. Hence the general public/all concerned is hereby put on notice, if anybody having any objections/claims over the issue, can appear in person or through counsel before the above said Hon'ble court on the adjourned date i.e.13-03-2024 at 10-30 A.M.

**BY COURT ORDER**
**G. SATYANARAYANA REDDY, ADVOCATE**
#H.No. 8-3-214/38/3, Srinivasa Colony (West), S.R. Nagar, Ameerpet, Hyderabad,T.S - 500045,
**Ph: 9849695923, 9160559510**


# సింగరేణి బిడ్డకు ఐదు ప్రభుత్వ కొలువులు

- అన్ని నోటిఫికేషన్లు గత సర్కారు వేసినవే
- ఏఈఈ కొలువువచ్చినా సింగరేణివైపే మొగ్గు
- 5న జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగంలో చేరిక
- ఇటీవల మూడు పరీక్షల ఫలితాల్లోనూ సత్తా
- అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఉద్యోగంలో చేరుతా
- 'నమస్తే తెలంగాణ'తో గాదె లెనిన్ వెల్లడి



గాదె లెనిన్

గోదావరిఖని, ఫిబ్రవరి 18: సాధారణంగా ఒక్క ఉద్యోగం సాధించడమే కష్టంగా ఉన్న ఈ రోజుల్లో.. పెద్దపల్లి జిల్లా గోదావరిఖనికి చెందిన గాదె లెనిన్ మాత్రం ఐదు ప్రభుత్వ ఉద్యోగాలు సంపాదించాడు. లెనిన్ తండ్రి సింగరేణి ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టు-1లో ఫోర్‌మెన్‌గా పనిచేస్తున్నాడు. వరంగల్, హైదరాబాద్‌లో ఉన్నత విద్యను అభ్యసించిన లెనిన్.. వరంగల్ కిట్స్‌లో బీటెక్, హైదరాబాద్ ఐఐటీలో ఎంటెక్ పూర్తి చేశాడు. గత సర్కారు నిరుడు వివిధ నోటిఫికేషన్లను విడుదల చేయగా.. లెనిన్ ముందుగా సింగరేణిలో జూనియర్ అసిస్టెంట్ కొలువు సాధించి ఈ నెల 5న ఉద్యోగంలో చేరాడు. బెల్లంపల్లిలో విధులు నిర్వహిస్తున్నాడు. గత సర్కారు 2023 మేలో నిర్వహించిన అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పరీక్ష రాసి.. రాష్ట్రంలోనే 8వ ర్యాంకు సాధించి ఉద్యోగం సాధించాడు. అయినప్పటికీ సింగరేణిపై ఉన్న మక్కువతో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగమే చేస్తున్నాడు. అంతే కాదు.. 2023లో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్, పాలిటెక్నిక్ లెక్చరర్, గ్రూప్-4 పరీక్షలు రాయగా ఇటీవలే ఫలితాలు వచ్చాయి. అందులోనూ రాష్ట్ర స్థాయి 12వ ర్యాంకుతో అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ ఉద్యోగం సాధించాడు. అలాగే 363 మార్కులతో పాలిటెక్నిక్ లెక్చరర్ ఉద్యోగం, 1,491వ ర్యాంకుతో గ్రూప్-4 కొలువు కొట్టాడు. వాటిలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేయాలని ఉందని, త్వరలోనే జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగానికి రాజీనామా చేస్తానని లెనిన్ తెలిపాడు. తన తండ్రి సమ్మయ్య ప్రోత్సాహం వల్లే తాను ఐదు ఉద్యోగాలు సాధించినట్టు లెనిన్ పేర్కొన్నాడు.





## ఇద్దరు అక్కాచెల్లెళ్లు.. చెరో నాలుగు ఉద్యోగాలు

- గురుకుల పోటీ పరీక్షల్లో సత్తా చాటిన కజిన్ సిస్టర్స్



చైతన్య



హిమబిందు

హనుమకొండ సిటీ, ఫిబ్రవరి 18: వరుసకు అక్కాచెల్లెళ్లు. కష్టపడి చదివి ఉద్యోగ పోటీ పరీక్షలు రాశారు. ఇద్దరూ ఇటీవల ప్రకటించిన గురుకుల ఫలితాల్లో ప్రతిభ కనబరిచి చెరో 4 ఉద్యోగాల చొప్పున సాధించి సత్తా చాటారు. ఖిలా వరంగల్‌కు చెందిన హిమబిందు, గీసుకొండ మండలం ధర్మారానికి చెందిన కొప్పుల చైతన్య కజిన్ సిస్టర్స్. నిరుడు ఆగస్టులో గురుకుల బోర్డు నిర్వహించిన పరీక్షలు రాశారు. మే నెలలో ఇంటర్ విద్య బోర్డు (సాంకేతిక విద్య, పాలిటెక్నిక్) నిర్వహించిన పోటీ పరీక్షలకు హాజరయ్యారు. ఇటీవల ప్రకటించిన గురుకుల బోర్డు ఫలితాల్లో వారు డిగ్రీ, జూనియర్, స్కూల్ మూడు విభాగాల్లో ఎంపికయ్యారు. తాజాగా ఈ నెల 16న ప్రకటించిన పాలిటెక్నిక్, సాంకేతిక విద్య ఫలితాల్లో హిమబిందు మహిళా విభాగంలో రాష్ట్రంలోనే సెకండ్ ర్యాంకు సాధించగా, చైతన్య మొదటి ర్యాంకు సాధించడం విశేషం. ఇద్దరూ నాలుగు ఉద్యోగాలు సాధించినప్పటికీ చివరికి అసిస్టెంట్ ప్రొఫెసర్ (డిగ్రీ లెక్చరర్) పోస్టును ఎంచుకున్నారు. దీనికి సంబంధించి ఇటీవలే హైదరాబాద్‌లో నియామక పత్రాలు అందుకున్నారు. హిమబిందు ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖ నిర్వహించే గురుకుల విద్యాలయానికి, చైతన్య బీసీ సంక్షేమ శాఖ పరిధిలో నిర్వహించే మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల విద్యాలయానికి ఎంపికయ్యారు.

# అన్నదాత ఇంట.. ఉద్యోగాల పంట

- ఒకే కుటుంబంలో ఐదుగురికి సర్కారు కొలువులు
- ఆదర్శంగా రైతు కుటుంబం.. స్థానికుల అభినందనలు

చేర్యాల, ఫిబ్రవరి 18: సిద్దిపేట జిల్లాలో ఒకే కుటుంబంలో ముగ్గురు సర్కారు కొలువు సాధించి ఔరా అనిపించారు. సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం కడవేర్గుకు చెందిన రైతు దంపతులు గర్నేపల్లి యాదలక్ష్మి, అంజయ్యది మధ్యతరగతి వ్యవసాయం కుటుంబం. ఈ దంపతులకు ముగ్గురు సంతానం. పెద్ద కొడుకు గర్నేపల్లి ప్రశాంత్ ఇంజినీరింగ్ పూర్తి చేసి మొదట కేంద్ర ప్రభుత్వ ఎలక్ట్రానిక్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్‌లో ఒప్పంద ఉద్యోగిగా పనిచేశాడు. ఆ తర్వాత బీఆర్ఎస్ హయాంలో పంచాయతీ కార్యదర్శి ఉద్యోగానికి ఎంపికై జగదేవ్‌పూర్ మండలంలో విధులు నిర్వహిస్తున్నాడు. చిన్నకుమారుడు గర్నేపల్లి అనిల్‌కుమార్ సీఏ పూర్తిచేసి జల రవాణా శాఖలో అకౌంట్ ఆఫీసర్‌గా గుజరాత్‌లోని వడోదరలో జాబ్ చేశాడు. ఆయన ఓబీసీ కోటాలో ఆలిండియా రెండో ర్యాంకు సాధించి ఉద్యోగం పొందాడు. తర్వాత కేసీఆర్ ప్రభుత్వం నిర్వహించిన ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్‌లో అకౌంట్ ఆఫీసర్‌గా నియమితులై జనగామలో విధులు నిర్వహిస్తున్నాడు. కుమార్తె గర్నేపల్లి వనజ డీఈడీ చదివి 2018లో సమగ్ర శిక్షా అభియాన్ ఇచ్చిన నోటిఫికేషన్ ద్వారా ప్రతిభ చూపి రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖలో స్పెషల్ టీచర్‌గా సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలంలో విధులు నిర్వహిస్తున్నది. పెద్ద కుమారుడు గర్నేపల్లి ప్రశాంత్ భార్య దీక్ష ఉస్మానియా నుంచి జీఎన్ఎం, ఫార్మసీ చదవి నిరుడు బీఆర్ఎస్ సర్కారు నిర్వహించిన నర్సింగ్ ఆఫీసర్ రిక్రూట్‌మెంట్‌లో మూడో జోన్‌లో 12వ ర్యాంకు సాధించి మెరిట్‌తో సిద్దిపేట మెడికల్ కాలేజీలో ఇటీవల పోస్టింగ్ పొంది విధులు నిర్వహిస్తున్నది. చిన్న కుమారుడు అనిల్‌కుమార్ భార్య ప్రత్యూష ఇంజినీరింగ్ పూర్తిచేసి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో క్లర్క్ ఉద్యోగం సాధించి ప్రస్తుతం జనగామ జిల్లా దేవరుప్పులలో విధులు నిర్వహిస్తున్నది. ఇలా ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తుండటంతో గ్రామస్థులతోపాటు బంధువులు వారిని అభినందిస్తున్నారు.





## Format-C7

(for political parties to publish in the newspapers, social media platforms & website of the Party)

Information regarding individuals with pending criminal case, who have been selected as candidates, along with the reasons for such selection, as also as to why other individual without criminal antecedents could not be selected as candidates.
(As per the Commission's directions issued in pursuance of the Order dated 13.02.2020 of the Hon'ble Supreme Court in contempt petition(C) no.2192 in WP(C) no. 536 of 2011)

Name of Political Party: **BHARAT RASHTRA SAMITHI**
*Name of the Election: **BIENNIAL ELECTION TO THE COUNCIL OF STATES-2024**
Name of the State/~~UT~~: **TELANGANA**
(1) Name of the Constituency- **BY THE ELECTED MEMBERS OF TELANGANA LEGISLATIVE ASSEMBLY**
Name of the Candidate - **RAVI CHANDRA VADDIRAJU**

| Sl. No. | | | |
|---|---|---|---|
| 1 | Criminal antecedents | | |
| | a. | Nature of the Offences | 1.Sec.188, 171-E, IPC, 127(A) RPA<br>An Allegation of Election code violation<br>2.IPC 171-E, 188, IPC, 123(1) RPA<br>An Allegation of Election code violation<br>3.Sec. 171(B)(E), 468, 471, 420, 120(b) IPC<br>An Allegation of Election code violation<br>4.Sec. 143,149,188,290,341 IPC<br>An Allegation of Election code violation<br>5.Sec. 188 IPC<br>An Allegation of Election code violation<br>6.Sec.304A, IPC 180,181(MV ACT)<br>An Allegation of Allowing Un Authorized person to drive vehicle |
| | b. | Case no. | 1.FIR NO.523/2018, dated: 17.12.2018, Subedari Police Station, Warangal Commissionerate<br>2.FIR No:307/2018, dated:16.03.2019, Metwada Police Station, Warangal Commissionerate<br>3.FIR NO:516/2018, dated: 23.06.2023, Jangoan Police Station, Jangaon<br>4.FIR NO:411/2018, dated: 24.01.2019, Intezargunj Police Station, Warangal, Commissionerate<br>5.FIR NO:473/2018, dated: 27.12.2018, Mills Colony, Police Station, Warangal, Commissionerate<br>6. FIR No:137/2021, dated: 02.05.2022, Madikonda Police Station, Warangal Commissionerate |
| | c. | Name of the Court | 1.VI Addl.Junior Civil Judge Warangal CC No: 158 of 2019<br>2.VI Addl. Junior Civil Judge Warangal CC No: 5954/22<br>3.I-Prl.Junior Civil Judge, Jangaon CC No: 762/2023<br>4.I-Addl.Jr. Civil Judge-cum-I-Addl.Judicial magistrate of first Class Warangal, CC No:134/19<br>5.I-Addl.Jr. Civil Judge-cum-I-Addl.Judicial magistrate of first Class Warangal, CC No:3289/2018<br>6.III-Addl.Jr.Civil Judge, Warangal CC No: 1216/2022 |
| | d. | Whether charges have been framed or not (Yes/No) | -Yes- |
| | e. | Date of conviction, if any | **-Not Applicable-** |
| | f. | Details of punishment undergone, if any | **-Not Applicable-** |
| | g. | Any other information required to be given | **-NO-** |
| | 2. | The reasons for the selection of the candidate selection shall be with reference to the qualifications, achievements and merit of the candidate, and not mere "winnability" at polls (not more than 100 words). | The competent body of the BRS party which is invested with the responsibility of selecting the candidate for the Biennial Election to the Council of States by the Members of Legislative Assembly (MLAs) Constituency has gone into the merits and demerits of the candidature of Sri Ravi Chandra Vaddiraju and found his candidature as opt and suitable for the following reasons:<br>The above candidate is loyal to the party and unwavering in taking forward the program of the leadership. His experience in the public life is commendable and he represents all sections of the Telangana society. Apart from being that he is educated and held several positions in the society. The competent body has gone into the allegations on him and assessed the gravity of the cases and felt that these cases are bereft of any merit. For the above reasons, the party came to the conclusion that Sri Ravi Chandra Vaddiraju is the proper and appropriate candidate in the Biennial-Election to the Council of States by the Elected Members of Legislative Assembly (MLAs) constituency to represent the people and become responsible for the holistic development of the Telangana State. |
| | 3. | Reasons as to why other individuals without criminal antecedents could not be selected as candidates (not more than 100 words) | The reasons which are explained in para number two above are equally applicable to this answer as far as the desirability of the selection of Sri Ravi Chandra Vaddiraju when compared with other aspirants without criminal antecedents. Besides that it is important to note here that the party has assessed various other aspirants who does not have any criminal cases on them are found they are nowhere near to the factors For which the party Sri Ravi Chandra Vaddiraju selected. |

*In the case of election to Council of States or States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of the Constituency.

Sd/- Signature of the officer bearer of the Political Party
Name and Designation: SOMA BHARATH KUMAR
General Secratary
Bharat Rashtra Samithi
Telangana Bhavan, Road No: 10,
Banjara Hills, Hyderabad-500034